అద్భుతమైన చికిత్స
దురభ్యాసాలకులోనై ధాతునష్టం చెంది, దాంపత్యసౌఖ్యంకోసం తపించేవారు 15 రోజుల్లోపుగానే సంప్రదించండి.
డాక్టర్ ఎం. పూర్ణచంద్రరావు
గాంధీనగర్ విజయవాడ

స్థాపితము 1926 అక్టోబరు నెం. ఏ- 93

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సరికొత్త నమూనాలు వచ్చినవి
వె - రె - లి - న్
షర్టులు మరియు బుష్‌షర్టులు
దర్శించండి:
పాటిల్ డ్రెసెస్
సుల్తాన్‌బజార్, హైదరాబాద్ — (ఫోన్: 41653)

102353

సంపుటి 16 సంచిక 97 హైదరాబాద్ 14-4-1963 ఆదివారము 4 పేజీలు 7 నయాపైసలు

పాలనాయంత్రం బాగుపడనిదే ఆదర్శాలు ఫలించవు



సంగారెడ్డి రైతులకు రు.9 లక్షల రక్షణ పత్రాలు

మంజీరా పథకం క్రింద ముంపు పొలయ్యే భూములకు నష్ట పరిహారంలో సగం మొత్తం మేరకు కొనుగోలు

సంగారెడ్డి, ఏప్రిల్ 13

మంజీరా పథకంవల్ల ముంపుపాలయ్యే భూములకు చెందిన 500 మంది పైచిలుకు రైతులు దాదాపు 9 లక్షలు విలువ గల జాతీయ రక్షణ పత్రాలను కొన్నారు. వారి భూములకు నష్టపరిహారంగా రావలసి ఉన్న మొత్తంలో సగం మొత్తానికి ఈ రక్షణ పత్రాలను ఇచ్చారు.

సంగారెడ్డిలో ఒక బహిరంగ సమావేశమందు నిన్న ఈ రక్షణ పత్రాలను రైతులకు రాష్ట్రార్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అందజేశారు. రక్షణ పత్రాల విలువ పోను మిగిలిన నష్టపరిహారపు మొత్తాన్ని డబ్బురూపములో రైతులకు ఇస్తారు. రైతులకు ఇవ్వబడిన రక్షణ పత్రాలపై 4 న్నర శాతం వడ్డీ ఉంటుంది. వాటిని ఏడాది తర్వాత రైతులు ధనముగా మార్చుకోవచ్చు.

ఈ సమావేశానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వప్రధానకార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ అధ్యక్షత వహించారు. మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ సి.ఎస్. శాస్త్రి, శాసన సభ్యుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం. రాగారెడ్డి ప్రసంగించారు.

మంజీరా నీటి సరఫరా పథకము వల్ల రామచంద్రాపురం భారీవిద్యుత్ సరఫరాశాల కర్మాగారం, హైదరాబాదు, పటాన్‌చెరు పారిశ్రామిక క్షేత్ర ప్రాంతానికి, హైదరాబాద్ నగరానికి మంచి నీటి సౌకర్యాలు లభిస్తాయి.

మెదక్ జిల్లాలో జాతీయ రక్షణ నిధికి 18 లక్షలు వసూలు చేయబడింది. జిల్లాలో సారవంతమైన భూములువని లక్షల ఎకరాలవరకూ ఉన్నాయని వాటికి నీటివసతులు కల్పించాలని జిల్లా పరిషత్తు అధ్యక్షులు కోరారు.

సివిల్ రక్షణ అతిముఖ్యం స్వచ్ఛంద దళాలలో చేరండి

బాండుంగు రైలు ప్రమాదం మృతుల సంఖ్య 87

జకార్తా, ఏప్రిల్ 13

బాండుంగ్ సమీపాన గురువారం నాడు జరిగిన రైలు ప్రమాదములో మృతుల సంఖ్య 87కు, గాయపడిన వారిసంఖ్య 128కు పెరిగింది.

ఇంగ్లీషు బిల్లుపై లోక సభలో రభస

సోషలిస్టు జనసంఘ సభ్యులిద్దరి గెంటివేత; మొత్తం ముగ్గురి బహిష్కరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

లోకసభా కార్యక్రమాలను గందరగోళపరిచి స్పీకర్ ఉత్తర్వులను ఉల్లంఘించిన సోషలిస్టు ఎం. పి. శ్రీ మణిరాం బాగ్రి, జనసంఘ ఎం. పి. స్వామి రామేశ్వరానంద్‌లను నేడు మార్షల్ ఆయన దళమూ బలవంతాన బైటికి మోసుకొనిపోవలసి వచ్చింది. 1965 తర్వాత కూడా ఇంగ్లీషు అధికార భాషగా కొనసాగగలందులకు హోం మంత్రి శ్రీ లాల్‌బహాదర్ శాస్త్రి ప్రవేశపెట్టిన బిల్లును పై ఇరువురూ ప్రతిఘటించి రభసచేశారు.

ఆ పక్షుల వైఖరిపట్ల చర్యతీసుకుంటూ స్పీకర్ శ్రీ బాగాని వారం దివాలాపాటు, స్వామి రామేశ్వరానందను సెషన్ పాగినన్నాళ్ళు హాజరు కాకుండా బహిష్కరించారు. మరో జనసంఘ సభ్యుడు శ్రీ హుకుంచంద్ కశ్యాలైయను కూడా సెషన్ పాగినన్నాళ్ళు బహిష్కరించారు.

పార్లమెంటు భవనం బెలువల దాకా రాజకీయపరులు హాయా హాయన్న వ్యాపారస్తులు [illegible] సోషలిస్టు [illegible] వరకు, హిందూ మహాసభ, ఆర్య సమాజ సభ్యులు 500 మంది ఇంగ్లీషు బిల్లుకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిపారు.

లోకసభలో రభస అనంతరం సోషలిస్టులు, జనసంఘంవారు, కొందరు స్వతంత్రులు వాకౌట్ జరిపారు. స్పీకర్ శ్రీ లాల్‌బహాదర్ శాస్త్రిని ఇంగ్లీషు బిల్లు ప్రతిపాదించాల్సిందిగా పిలిచిన వెంటనే రభస ప్రారంభమైంది. స్పీకర్ ఎన్నిసార్లు హెచ్చరించినా ఎవరూ విరమించలేదు. వారిపై మార్షల్‌ను పిలిపించి ఇరువురినీ బైటికి పంపించాల్సి వచ్చింది.

తర్నూలులో హోంగార్డు దళాలు

జిల్లా కలెక్టర్ చే ప్రారంభోత్సవం

కర్నూలు, ఏప్రిల్ 13

కర్నూలు పట్టణములో రెండు దళాలుగా ఏర్పాటయిన హోంగార్డుల దళాలను యీనెల 11వ తేదీన పోలీసు [illegible] జిల్లా కలెక్టర్ శ్రీ గురు [illegible] కర్నూలు, ఏప్రిల్ 13 ఆళ్ళగడ్డ తాలూకాలోని 28 గ్రామపంచాయతీలలో గత 7 సంవత్సరాలుగా పంచాయతీలు ఏర్పడినప్పటినుండి పంచాయతీపన్నులు వసూలు కావటం వంటి జటిలాంశాలు గతమార్చి 31లో సమితి అధ్యక్షుడు శ్రీ జి. తిమ్మారెడ్డి ఆధ్వర్యాన వసూలయింది. ఆంధ్రప్రదేశ్‌లో రుద్రవరం పంచాయతీ సమితి ప్రాంతములోనే వసూలుచేసి ఆదర్శసమితిగా పరిగణింపబడినది.

బ్యాంకు సిబ్బంది ప్రదర్శనలు

హైదరాబాద్, ఏప్రిల్ 13

రాష్ట్రరాజధానిలోని 8 వేల మంది బ్యాంకు ఉద్యోగులు ఆలిండియా బ్యాంకు ఉద్యోగుల సంఘం పిలుపుపై 17వ తేదీన ప్రదర్శనలుజరిపి "దినోర్ముద్దే" జరుపనున్నారు.

అవాంతరపరిస్థితిలో కూడా ప్రభుత్వపు తాబేటి నడకపై శ్రీ హెచ్.వి.ఆర్. అయ్యంగార్ విమర్శ

ఆర్థిక రంగంలో ప్రయోగాలు కూడవని హెచ్చరిక

ఖాదీ సంఘాల్లో అవినీతి

అక్రమంగా 7 లక్షలకు పైగా గ్రాంట్లు సంపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

అమ్మకపు లోపాలు సృష్టించి చూపి ఖాదీ గ్రామోద్యోగ బోర్డు అధీనంలోని కొన్ని ఖాదీ సంఘాలు ప్రభుత్వము నుండి గ్రాంట్లు సంపాదించాయని నేడు లోకసభలో మంత్రి శ్రీ కుసూభాయి పా. అంగీకరించారు. ఇలా అక్రమంగా ఖాదీ సంఘాలు సంపాదించిన ధనము రు. 7 లక్షల 20 వేలుఉండగా ప్రభుత్వ ఉత్తర్వులపై ఖాదీ గ్రామ పరిశ్రమల కమిషన్ వారు 5 లక్షల 70 వేలవరకూ తిరిగిరాబట్టారని కూడా ఆయన చెప్పారు.

హైదరాబాదు, ఏప్రిల్ 13

దేశంలో ఏర్పడిఉన్న ప్రస్తుతఅవాంతర పరిస్థితి దృష్ట్యా సామ్యవాదసరళి సమాజస్థాపనాదర్శంకోసమైనప్పటికీ ఆర్థికవ్యవహారాల్లో ప్రభుత్వం ప్రయోగాలకుపూనుకోరాదని జాతీయ ఉత్పాదక మండలి అధ్యక్షుడు రిజర్వుబ్యాంకు మాజీగవర్నర్ శ్రీ హెచ్.వి.ఆర్. అయ్యంగార్ నేడు హెచ్చరించారు.

కేంద్రంతలపెట్టిన సూపర్ లాభాల పన్నుమూలముగా స్టాక్ ఎక్స్ఛేంజీలు దెబ్బతిన్నాయనీ, ఒక అవమ్మకపు వాతావరణ ప్రబలిందనీ దేశంలో విదేశీ పెట్టుబడులపై కూడా యీప్రభావం పడవచ్చునని శ్రీ అయ్యంగార్ అన్నారు. ఆదర్శాలను ఆర్థికరంగంలో ప్రయోగించ వలదని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

నేటికిదయం జాతీయ హోటలు లో జాతీయరక్షణ వ్యవహారాలకు సంబంధించి [illegible] కమిషన్ [illegible] శ్రీ అయ్యంగార్ ప్రసంగించారు. రాష్ట్రగవర్నర్ శ్రీ శ్రీ నాగేశ్ అధ్యక్షత వహించారు. నేడు రేపు సాగే యీగోష్ఠిని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వ్యవహారాల ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ప్రాంతీయ శాఖవారు ఏర్పాటుచేశారు.

విదేశీద్రవ్యం కొరత, సాంకేతిక నిపుణులకొరత మున్నగు వాటికన్న ప్రభుత్వం పరిష్కరించ వలసినవి చాలాఉన్నాయి. అవసరానికి అనుగుణంగా పరిపాలనా యంత్రాంగం నిర్ధారపరుపడిందాఅన్నసమస్యముఖ్యం. రక్షణ ఉత్పత్తులకు సవరింపులలోనే పూనుకోదలిచిన ఒక దక్షిణభారత పరిశ్రమను ఐదునెలల తరువాత సవరింపజేసి అంచనాలు పంపాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించిందని మరోసంస్థకు ఇంతవరకూ ప్రభుత్వంనుండి జవాబే అందలేదని శ్రీ అయ్యంగార్ ఉదాహరించారు. అవసరదేశంలోని పరిశ్రమల ద్వారా ఏ మేమి సాధించవచ్చునో తెలిసిన అధికత్వం లేనేలేదని ఆయన విమర్శించారు. పరోక్షదేశానికైతే పెద్దామనుకున్నా సెయ్యజాలకపోతున్నవారు దేశములో చాలామంది ఉన్నారని శ్రీ అయ్యంగార్ అన్నారు.

అంతర పరిస్థితికాలని పరిశీలించా ఆయుధాలు ఉత్పత్తి చేసే లాభంలేదు. వాటిలోపాటు పారోక్ష [illegible] వస్తువులు [illegible] శ్రీ అయ్యంగార్ అన్నారు. యుద్ధ కాలంలో [illegible] కి లక్షల విమానాలను అతటాంకుల్ని నిర్మించుకోగలిగింది; ఇప్పుడు భారత దేశములో అనేక పరిశ్రమలు అనేక వస్తువులు దిగుమతి కోసం చేసికొర్పోవలసిన పరిస్థితులుండి ఉదాహరణకు 297 టక్కులు వివిధ భాగాలు దిగుమతి జరుగగ నిర్మాణం పూర్తి కాక అలా పడిఉన్నాయని శ్రీ అయ్యంగార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోనే ఒక సంస్థకాకి విద్యుదుత్పాదక యంత్రపు ఒకభాగం తెప్పించుకోడానికి విదేశీద్రవ్యం లభించనందున ఉన్నదానికే, "మూసేశలు" వేసి వాడుకోడానికి 60 వేల ఖర్చు చేయాల్సి వచ్చిందని కూడా ఆయన ఉదాహరించారు.

ఏదైనా మంచిపని జరిపిస్తే బహుమతులిస్తామనీ పొరబాట్లు జరిగినా ఉరుకుంటామనీ ప్రోత్సాహమిస్తే అధికారుల ద్వారా చాలావనులు జరుగుతాయనీ ఆయన సూచించారు. జటాంతర పరిస్థితిలో కూడా జరుగవలసినవనులు ఆలస్యంగానుతిసుకోవలసినవిర్ణయాలు సాధించేతగాను ఉంటున్నందుకాయన విమర్శించారు. పరిపాలనాయంత్రాంగాన్ని అభివృద్ధిపరిచే తీరుకు [illegible] రాజకీయ వాయకులకు ఉదాహరణ కూడా ఆయన మండలి చారు.

రాష్ట్ర పరిశ్రమల మంత్రి డా. ఎం.ఎస్. లక్ష్మీనరసయ్య ప్రసంగిస్తూ యీ పరిస్థితుల్లో అధికోత్పత్తి ధరల స్థిరీకరణ ముఖ్యమని పేర్కొన్నారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వ్యవహారాల సంస్థ రాష్ట్రశాఖ అధ్యక్షుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.పి. పాయ్ స్వాగతోపన్యాసమిచ్చారు.

హైదరాబాదులో వ్యవసాయ విశ్వవిద్యాలయం

వచ్చే విద్యాసంవత్సరంలో నెలకొల్పబడగలదని రాష్ట్ర వ్యవసాయమంత్రి వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 13

వచ్చే విద్యాసంవత్సరము (1964-65)లో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఇక్కడ యేర్పాటు చేయబడుతుందని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బాలరామిరెడ్డి నిన్న ఇక్కడ వెల్లడించారు. రాష్ట్రమంత్రి శ్రీ ఎ. బాలరామిరెడ్డి నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వచ్చే నెల 1వ తేదీన జరిగే నెలకు సమితి సమావేశములో వ్యవసాయ విశ్వవిద్యాలయం బిల్లు పరిశీలించ బడుతుందని వచ్చే అసెంబ్లీ సమావేశాలలో ఇది సభలో ప్రవేశ పెట్టబడుతుందని చెప్పారు.

రాష్ట్రములో వ్యవసాయ విశ్వవిద్యాలయము నెలకొల్పుటకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ అనుమతి లభించినట్లు కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ రాంసుభాగ్ నుంచి వర్తమాన మందిన దన్నారాయన. ప్రజాశాసనసభ్యులలో ఒకరైన శ్రీ కుమ్మారావు కొందరు అధికారులతో కలసి ఇక్కడకు రానున్నారని, 15, 16 తేదీలలో వారు ఇక్కడ ఉంటారని రాష్ట్ర వ్యవసాయమంత్రి తెలిపారు. నగరానికి సమీపములో ఉన్న ఒక జిల్లాకు చెందిన పంచాయతీసమితికి వెళ్ళి శ్రీ కుమ్మారావుజీ సమితి కార్యకలాపాలను పరిశీలిస్తారు. తరువాత ఆయన ముఖ్యమంత్రి, రాష్ట్ర విద్యుత్ శక్తి జనరేషన్, ప్రణాళికలు పంచాయతీశాఖల మంత్రులను కలుసుకొని ప్రణాళికలు పంచాయతీ రాజ్ వ్యవస్థలోరాజకీయ రాజకీయాలను గురించి పరిశీలించు జరుపుకొనని రాష్ట్రమంత్రి శ్రీ ఎ. బాలరామిరెడ్డి వివరించారు.

మూడు ఆఫ్రికా దేశాలలో పర్యటన

ప్రోత్సాహకరంగా వుందని ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్, మూడు ఆఫ్రికన్ దేశాలలో 19 రోజుల పర్యటనను ముగించుకొని నేడు రాజధానికి తిరిగివచ్చారు.

డా॥ జాకిర్ హుస్సేన్ ఎథోపియా, సుడాన్, అర్యాబరబ్ రిపబ్లిక్ దేశాలను సందర్శించి ఆయా దేశాలలోని ప్రభుత్వాధినేతలతోను, ప్రభుత్వాధికారులతోను మైత్రీ సంభాషణలు జరిపారు. పాలం విమానాశ్రయములో తమను కలుసుకొన్న పత్రికా ప్రతినిధులతో ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ ఈ పర్యటన తమకు అనందాన్ని కలిగించినదనీ సంతృప్తికరమైన అనుభవాన్ని చేకూర్చినదనీ అభిప్రాయాన్ని వెల్లడించారు. తాము వెళ్ళిన ప్రదేశాలలోని ప్రజలు మాపిన ఆదరాభిమానాలకు ముగ్ధులమయ్యామన్నారు. అర్యాబరబ్ రిపబ్లిక్‌లోని అస్వాన్ డాం ప్రాజెక్టును తాము సందర్శించామని అది అందరిని ఆకర్షించే స్థితిలో ఆ ప్రాజెక్టు పురోగతిలో ఉన్నదని అభిప్రాయాన్ని వెల్లడించారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణం అనుకొన్న గడువుకంటే పూర్తికాగలదన్నారు. విస్తరణాంగాలలో అభివృద్ధిని సాధించుటకై భారతదేశం చేస్తున్న కృషికి సహాయపడుటకు సహకరించుటకు తాము సిద్ధమని ఆ దేశాల ప్రజలు తమ సంసిద్ధతను వెల్లడించారని ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్ చెప్పారు.

మరికొన్నిరోజులలో ఆ దేశాలతో వున్న మైత్రి సంబంధాలను మెరుగుపరుచుటకై భారతప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలను తీసుకోగలదని ఆశిస్తున్నామన్నారాయన.

ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్ యిక్కడకు రాగానే అయనకు స్వాగతమిచ్చిన ప్రముఖులలో రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ మతి పద్మయిలట్ అల్వా, కేంద్రమంత్రులు ఇందిరాగాంధీ, శ్రీ కె. డి. మాలవ్యా, ఆంధ్రప్రదేశ్, యు.ఎన్.ఆర్. సుడాన్ దేశాల రాయబారులు, కేంద్ర ప్రభుత్వ సివిల్ అధికారులు కలరు.

14వ ఆలీసబ్రీ పెకింగ్ ప్రయాణం

వెళ్తూ మాస్కోలో, తిరిగివస్తూ న్యూఢిల్లీలో మకాం

కైరో, ఏప్రిల్ 13

చైనా-ఇండియా సరిహద్దు వివాదానికి సంబంధించిన కొలంబో ప్రతిపాదనలను గురించి చైనా వాయకులతో సంప్రదింపులకు అర్యాబరబ్ రిపబ్లిక్ ప్రధానిమంత్రి నవంబర్ 19న పెకింగ్ వెళ్తారు.

ఆలీసబ్రీ తనపర్యటనలో ఇండియా పరిస్థితి కొలంబో ప్రతిపాదనల్ని మొత్తంగా చైనా ఆమోదించడానికి కృతనిశ్చయంతో ప్రయత్నిస్తాడని అభిజ్ఞ వర్గాలవారంటున్నారు.

ఆలీసబ్రీ పెకింగ్‌కు వెళ్తూ మాస్కోలో ఒకరోజు మకాంచేస్తాడు. పెకింగ్ నుండి తిరిగివస్తూ ఏప్రిల్ 26న న్యూఢిల్లీలో ఆగుతాడు.

పర్యటించిన ఆ దేశాల ప్రజలు తమ సంసిద్ధతను వెల్లడించారని ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్ చెప్పారు.

వినియోగ స్తోమత ప్రకారమే నీటి పంపిణీ జరిగింది

కేంద్ర ప్రతినిధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 13

కృష్ణా గోదావరి పదిజలాల పంపిణీ నిర్ణయం వెనుకబడిన జిల్లా ప్రాంతాలకు ఎక్కువ నీరుఅందజేసే ప్రాతిపదికపై గైకొనబడిందనీ ఒకొక్క శతకోటి ఘనపుటడుగుల నీటిని వినియోగానికి తెచ్చుకోవాలంటే 50 లక్షలుండి కోటి రూపాయల ఖర్చు అవుతాయి. కాబట్టి ఇంకా నీరు కావాలని ఏ రాష్ట్రం అడిగినా ఆయా రాష్ట్రాల వ్యయ స్తోమత దృష్ట్యా సహేతుకం కాదనీ కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు విపులపరిచారు.

అయినా ఇప్పటి కేటాయింపుతుది నిర్ణయం కాదనీ జాగ్రత్తగా పరిశీలించి ఏ పథకాన్నయినా ఇప్పటికీ పరిశీలించవచ్చునని కేంద్ర ప్రతినిధి అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో శ్రీశైలం, నాగార్జునసాగర్ మున్నగు ప్రధాన ప్రాజెక్టులకై ఇదివరకే 700 టి.ఎం.సి. అడుగుల నీరివ్వడానికి నిర్ణయమైంది. వాటికై 70 కోట్లు ఖర్చయినదని ఇప్పుడు ఆ ప్రాజెక్టులు అసమగ్రము అన్యాయం. ఆంధ్రకు 800 టి.ఎం.సి. అడుగుల నీరు ఇవ్వబడినందుకు మునుపు ఒప్పుకున్న 700 టి.ఎం.సి. అడుగుల నీరు కలుపుకొని మాత్రమే అని ఆయన తెలిపారు. మైసూరు రాష్ట్రానికి ఎక్కువనీరు కేటాయించినదాన్ని వాడుకోనందుకు పెట్టాల్సిన డబ్బు మైసూరు రాష్ట్రానికి లేదు. పైగా ఇప్పుడు కేటాయించిన నీటితో 1978 వరకూ అన్ని అవసరాలూ తీర్చుకుంటూ పోవచ్చునని ఆయన అన్నారు.

అనలు దేశంలోని అన్ని నదులనూ సమగ్రంగా కలిపేపథకం ఆలోచించడం తప్పనదనీ నీటికొరత ప్రాంతానికి అధికంగా నీరు లభించడమే కాక దేశములో పడవల రవాణా సౌకర్యము కూడా అధికమౌతుందని ఆయన పేర్కొన్నారు.

నదీ జలాల సంపత్తి విచారణ సంఘం ఏర్పాటు

కృష్ణా గోదావరి నదుల్లో అనలు పరిమాణం జల సంపత్తి ఉన్నదీ స్పష్టముగా పరిశీలించి తేల్చాలని గుల్జారీలాల్ కమిషన్ సూచించిన మేరకు కేంద్ర జలవిద్యుత్ కమిషన్ ఒక సంఘాన్ని నియమించినట్లు తెలుస్తున్నది. గుల్జారీలాల్ కమిషన్ సూచించినట్లే గోదావరినీరు కృష్ణకుమళ్ళిరాదే పథకానికి సంబంధించి యీ సంఘం ప్రాథమిక విచారణలు కూడా నిర్వహించ గలదట.

గుజరాత్‌లో రెయాన్ ఫ్యాక్టరీకి 2.2 కోట్ల అమెరికా ఋణం

వెరవల్ (గుజరాత్), ఏప్రిల్ 13

అమెరికా సహకారంతో యిక్కడ ఏర్పాటైన ఇండియన్ రేయాన్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు అమెరికా ఎగుమతి-దిగుమతి బ్యాంకు 2.2 కోట్ల ఋణం ఇస్తున్నట్లు రాయబారి పాట్రిక్ గాల్ బ్రెత్ ప్రకటించాడు.

నేడు ప్రొ॥ గాల్ బ్రెత్ కార్పొరేషన్ వారి నూతన ఫ్యాక్టరీ భవనానికి పాదంభోత్సవం జరుపుతూ ప్రసంగిస్తూ ఆ కర్మాగారంలో 5 టన్నుల రేయాన్ ఉత్పత్తి శక్తిని రెట్టింపు చేయడానికి, ఒక గుజ్జు మిల్లు నిర్మాణానికి యీ అమెరికా ఋణం వినియోగం కాగలదన్నారు.

ఈ ఋణంమీద 5 3/4 శాతం వడ్డీ ఉంటుంది. 1968 ఏప్రిల్ నుండి 16 వాయిదాల్లో ఈఋణం చెల్లించవలసి వుంటుంది.

దేశంలో రేయాన్ దుస్తులు, రేయాన్‌లో తయారయ్యే గ్యాస్ మాటిక్స్, టైర్లు మున్నగు వాటి వాడకం ఎక్కువైనట్లు ప్రొ॥ గాల్ బ్రెత్ తెలిపాడు.

ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా ఎల్లారెడ్డి తాలుక కుమ్మరి గల్లిలో గల ఇల్లు నెం. 8-1-81 గలదానిని మరియు దాని ప్రక్కనగల ఖాళీ స్థలమును నా సోదరుడైన అకుల విఠల్ విక్రయించుటకు ప్రయత్నిస్తున్నట్లు తెలియుచున్నది. అట్టి యిల్లు స్థలం నా పేర రిజిస్ట్రీ అయి ఖబుజానాదే వున్నది కనుక యెవ్వరూ కొనగూడదు. ఒక వేళ యెవరైన కొనినచో కలుగు నష్టములకు మాదే బాధ్యులు కాగలరు.

ఇట్లు
అకుల రాములు
ఎల్లారెడ్డి, తాలుక
నిజామాబాద్-జిల్లా.

రాష్ట్ర ప్రయివేటు టీచర్ల సభలు

వచ్చేనెలలో విజయవాడలో జరుపుటకు రాష్ట్ర కార్యవర్గ నిర్ణయం

విజయవాడ, ఏప్రిల్ 18

ఆంధ్రప్రదేశ్ ప్రయివేటు ఎలిమెంటరి ఉపాధ్యాయ కార్యవర్గ సమావేశము తెనాలి తాలూకాకట్టడ ప్రయివేటు ఉపాధ్యాయ సంఘమూతోడ్పాటుతో వర్ధిల్లించుటకొరకు సంఘపురోభివృద్ధికై తెనాలి పట్టణములో కార్యదర్శి శ్రీ లక్ష్మీనరసిం హరావుగారి అధ్యక్షతన యీ నెల 7వ సమావేశమై ఈ క్రింది తీర్మానములను ఏకగ్రీవముగా ఆమోదించవైనది.

ఈ నూతన్యపరిపాటులలో వైనాదాదనులతో నిరోచితముగా పోరాడి వీరస్వర్గమొందిన మన భారత అమరవీరులకు జోహార్లర్పిస్తూ వారి ఆత్మశాంతి కొరకు రెండు నిముషములు మౌనము వహించారు.

ఆంధ్ర ప్రభుత్వము నుండి వివిధ డి-ఇ-ఓ-లకు వచ్చిన ఆర్డర్లను పురస్కరించుకొని, దానికి సమాధానము కేంద్ర గ్రంథాలయ విద్యామాత్యులకు, విద్యా శాఖ అధికారులకూ, రాష్ట్రములోని వివిధ జిల్లాలలోని డి-ఇ-ఓ-లకు వెంటనే పంపుటకు సిద్ధముచేసి మెమోరాండమును సభవారు ఏకగ్రీవముగా ఆమోదించారు.

హైస్కూళ్ళ ఉపాధ్యాయులు ప్రయివేటు ట్యూషన్స్ చెప్పడము తీవ్రముగా ఖండించును. అట్టి విధానమును అరికట్టుటకు ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.

ప్రభుత్వ పాఠ్యగ్రంథములను వారాలమునకు అందచేయుచూ, తెలుగు వాచకములలోని కొన్ని పద్యములు మాత్రమే విద్యార్థులకు కంఠస్థము చేయు ఏర్పాటును ప్రభుత్వము తొలగవలెనని కోరుతూ తీర్మానించడమైనది.

పూర్వవిద్యావిధాన ప్రకారముగా 2, 3 ఫారములకు గూడ ప్రవేశ పరీక్షలు తీసి యుండవలెనని ప్రభుత్వాన్ని కోరుటకు తీర్మానించడమైనది.

ఆంధ్రప్రదేశ్ ప్రయివేటు ఉపాధ్యాయ ద్వితీయ మహాసభలు రాష్ట్ర విద్యాశాఖ అమాత్యుల ఆధ్వర్యమున ఈ సంవత్సరము మే నెలలో విజయవాడలో జరుపుకొనుటకు తీర్మానించడమైనది.

మాస్కోలో ప్రపంచ మహిళా సభ

సన్నాహక సంఘమేర్పాటు

మాస్కో, ఏప్రిల్ 18

జూన్ 24 నుండి 29 వరకూ మాస్కోలో జరుగనున్న ప్రపంచ మహిళాసభ సన్నాహాలకు తోడ్పడేందుకు సోవియట్ దేశంలో 60 మంది సభ్యులతోకూడిన ఒక సంఘం ఏర్పాటయింది. దీనికి వినా పోపోవా అధ్యక్షురాలు- ఇందులో నీనా కృష్ణేవా, ఎకతెరినా ప్రుత్సేవా, రచయిత్రి కాందా వానిలెవ్‌స్కయా, రైతాంగన నడెజ్డా తర్గానా, నర్తకి ఓల్గా లెపెషెవ్‌స్కయా తదితరులు సభ్యులుగా వున్నారు.

ఆటోమాటిక్ పైలట్

మాస్కో, ఏప్రిల్ 18

విమానం జారకుండటానికి నేలకు దిగడానికి ఒక కొత్తయంత్ర సాధనము పరీక్షించబడింది. 400 మీటర్ల ఎత్తున వున్నప్పుడు యీ సాధనాన్ని పని చేయించడం మొదలుపెడితే విమానం జారకుండటంతోనే విమానాశ్రయములో భద్రముగా దిగుతుంది. చివరకు 3 మీటర్ల ఎత్తునుండే విమానం తోడ్పడు విమానాన్ని అదుపులో పెడతాడు. ఈ సాధనంవల్ల విమానాలు ఎలాంటి వాతావరణ పరిస్థితులలోనైనా నేలపై దిగగలవు.

శ్రీ పురుషులకు శుభవార్త

ఈ దినమే 24 గంటలలో శరీరము పెరిగిన శరీరము తిరిగి తమ పూర్వోన్నత శరీరము సంతరించుకొనవలెనన్న డా॥ రామారావు రిలో కలసి సంప్రదించి సంతృప్తి, ఆరోగ్యం పొందండి. జ్ఞాపకశక్తి సాధారణము వల్ల వచ్చినవారికి నపుంసకత్వానికి ప్రత్యేక గ్యారంటీ చికిత్స పొందండి. పిల్లలకు అపుశక్తి పొందండి. పరమల అలహీనత ఇవన్నీ శాస్త్రీలకు బహుమతి పొందిన అనేక బాధలు జబ్బులు డా॥ రావా శ్రద్ధతో పరిశీలించగలరు.

వేళలు:- ఉ॥ గం॥ 8 నుండి 1, సా॥ 4 నుండి 9-30.

రానా మెడికల్ హాల్

బి.యం.పి.ఎ. ఐస్ ఫ్రాండ్ ఎదుట, జారాయణగూడ, హైదరాబాద్.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

14 ఏప్రిల్ 1933

ఆదివారము

ఉత్తమ చిత్రాల అవసరం

—(o)—

రెండు రోజుల క్రిందట బొంబాయినగరంలో ఫిలిం పరిశ్రమకు సంబంధించిన ఒక సమావేశము జరిగినది. ఈసమావేశములో సినిమా ప్రొడ్యూసర్లు, దర్శకులు, సెన్సార్ కమిటీ సభ్యులు, ప్రాంతీయ, కేంద్ర సినిమా అవార్డుల ఎన్నిక సంఘాలసభ్యులు పాల్గొన్నారు.

"మఱియు నిత్తెఱంగు
మనసున నెలసిన
వినుత మోక్షలక్ష్మి
విభుతఁ గాంచు నిట్టి
తెరువు సూప నెవ్వరి
కలవి నారాయణునకు
గాక యమల చరిత."

— భారతము (శాంతి)

గోకర్ణ్ సం॥ చైత్ర బ॥ పంచమి ప్రా॥ 5-51 జ్యేష్ఠ పా॥ 4-52 రా॥ 1-88 మొ॥ 8-17 వరకు (శాలివాహన శకము : 24-1-1855) 14-4-1968 ఆదివారము

గోకర్ణ్ సం॥ చైత్ర బ॥ షష్ఠి రా॥ 7-20 మూల రా॥ 6-56 పా॥ 5-12 మొ॥ 6-56 వరకు తె॥ 5-8 మొ॥ (శాలివాహన శకము : 25-1-1895) 16-4-968 సోమవారం

గ్రామాలకువెళ్ళి కర్తవ్యాన్నినిర్వహించండి

యువజన కాంగ్రెసు కార్యకర్తలకు ముఖ్యమంత్రి పిలుపు

హైదరాబాద్, ఏప్రిల్ 18

విజయపురి (నాగార్జున సాగర్ ప్రాజెక్టు) లో యేర్పాటుచేయబడ్డ పల్లగొండజిల్లా యువజన కాంగ్రెసు కార్యకర్తల శిక్షణ శిబిరానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గత బుధవారం బాడు ప్రారంభోత్సవం చేశారు- రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య యీ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి యీ సందర్భంలో ప్రసంగిస్తూ సోషలిస్టు సమాజ నిర్మాణానికై జరిగే కృషికి ప్రజలసహకారం లభింపచేయుటకు దేశప్రజలను దారిద్ర్యము నుంచి విముక్తిచేయుటకై నిర్దేశించిన కార్యక్రమం అమలు జరుపుట మొదలైన వాటిని నిర్వహించే గురుతర బాధ్యత యువతరముమీద వున్నదన్నారు- దేశమును ప్రగతిపథాన పురోగమింపచేయుటకై ఉద్దేశించబడ్డ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో యెదురయ్యే సమస్యలను పరిశీలించి వాటిని పరిష్కరించేందుకు అనువైన మార్గాలను అన్వేషించుటకు యువజన శిక్షణ శిబిరాలు దోహదం చేస్తాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారాయన.

వృత్తిశాస్త్రమైన సూదిపనితో కూడిన నిర్మాణ కార్యక్రమం యువజన కాంగ్రెసు కార్యకర్తలకు అందచేయుటకై ప్రతి జిల్లాలోను యీమాదిరి శిక్షణ శిబిరాలు యేర్పాటుచేస్తే బాగుంటుందన్నారు- దేశ స్వాతంత్ర్యానికి ముందు మనము దేశరాజకీయ స్వాతంత్ర్యంకొరకు ఆందోళన జరిపామని యిప్పుడు ఆర్థిక పరిస్థితులు చక్కబరచుకొనేందుకు కృషి చేయాలన్న అభిప్రాయంతో దానికనుగుణ్యముగా పథకాలను రూపొందించుకోవటము జరుగుతోందని ముఖ్యమంత్రి చెప్పారు.

దేశ దారిద్ర్యాన్ని నిర్మూలించుటకై దీక్ష బూనవలసినదని యువకులకు విజ్ఞప్తి చేశారాయన.

[illegible] సమర్పణము ధన్యవాదములు ఇష్టమిత్రగోష్ఠి సాయంకాలార్యావరణము 19 బుధవారం 1 పాట [illegible] యువజన కార్యకర్తలకు హితవు చెప్పారు- శ్రీ గొట్టిపాట బ్రహ్మయ్య తమ అధ్యక్ష ప్రసంగములో గ్రామాలకు వెళ్ళి సహకార సంస్థల ద్వారా వారికి సహాయపడవలసిందని యువజన కార్యకర్తలకు సూచించారు. రాష్ట్ర యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వి. గోవర్ధనరెడ్డి మాట్లాడుతూ శిబిరములో శిక్షణపొందుటకు అన్ని వంతాయతీ సమితుల నుంచి యువకులు వచ్చారని వీరికి శిబిరంలో 4 రోజుల పాటు శిక్షణ యివ్వబడుతుందని చెప్పారు.

జిల్లా యువజన కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి వందన సమర్పణ చేశారు. కార్యక్రమం ప్రారంభంలో శ్రీ వి. మల్లారెడ్డి సభికులకు స్వాగతం చెప్పారు.

ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులలో ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎస్. సుబ్బారెడ్డి, డా॥ కె.ఎల్. రావు ఎం- పి- శ్యాంపు ప్రిన్సిపాల్ శ్రీ పెద్దిరెడ్డి, తిమ్మారెడ్డి ప్రభృతులు కలరు.

కాంగ్రెసు అధ్యక్షుడు కర్నూలుకు రాక

రైల్వేస్టేషన్‌లో ఘనస్వాగతం

కర్నూలు, ఏప్రిల్ 18

కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య హైదరాబాదు నుండి కర్నూలు పట్టణానికి యీనెల 11వ తేదీ తెల్లవారుజామున 8.30 గంటలకు రాగానే రైల్వేస్టేషనులో ఘనమయిన స్వాగతమివ్వబడినది. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిడదవోలు వెంకటసుబ్బయ్య, పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పాతాది రామయ్య, కె- వి- పరమప్ప (ఎం- ఎల్- ఎ) కాలూకా మండల కాంగ్రెసు అధ్యక్షుడు, కార్యదర్శులు, యువజన కాంగ్రెసు కార్యకర్తలు, భారత జాతీయ స్కౌట్ యూనియన్ కార్మికులు, హోటల్ కార్మికులు తోడు మూడు నియోజకవర్గ కాంగ్రెసు కార్యకర్తలు, యింకా తదితర పౌర సభ్యులు పూలమాలలతో, "శ్రీ సంజీవయ్య జిందాబాద్" అనే నినాదాలతో స్వాగతము తెల్పారు.

తర్వాత ప్రభుత్వ అతిథి గృహం దగ్గర తన మోటారు కార్లపై నేమాలను గురించి, కాంగ్రెసు కార్యక్రమాలను గురించి ప్రజలు తెచ్చిన వాటిని సావకాశముగా విన్నారు.

శ్రీ సంజీవయ్య గౌరవార్థయి శ్రీ కె. వి- పరమప్ప గృహములో యేర్పాటుచేసిన అల్పాహార విందులో పాల్గొన్నారు- వెంటనే బస్సులు నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి పర్యటనకయి కాంగ్రెసు అధ్యక్షుడు వెళ్ళారు- (స్వ- వి)

మన దేశంలో చైనా నిర్బంధితుల గురించిననిజానిజాలు

పెకింగ్ రేడియో. పెకింగ్ పత్రికలు మినహా ఇంకా వార్తలు తెలుసుకోడానికి వేరే ఆధారం లేనివారికి, భారతదేశంలో చైనానిర్బంధితులకు అమానుషంగా హింసిస్తున్నారు అని అబద్ధాలు చెప్తుంది. ఈ ప్రచార పాధవాల పెడబొబ్బలు యథార్థం మనూ అని నమ్మి చెప్పడంకోసం, భారత ప్రభుత్వానికి చైనా దేశానికు పైగా నిరసనపత్రాలు పంపింది-

భారతదేశంలో పేలాది చైనా దేశస్థులను నిర్బంధంలో పెట్టారనీ, హిట్లర్ నిర్బంధ శిబిరాలవంటివి, ఈ దేశంలో పెద్దపెద్ద శిబిరాలు నెలకొల్పారనీ, పాపం వీరందరినీ అమానుషంగా హింసిస్తున్నారనీ చెప్పి, ప్రపంచాన్ని మిమ్మడానికై చైనా కాగ్రహము కానీ యథార్థమేమిటో ప్రపంచానికి తెలుసు. భారతదేశంలో 15 వేల మందికైగా చైనా జాతీయులు ఉన్నారు-వీరిలో పడోపతులు, అంటే సుమారు రెండు వేలమందిని నిర్బంధంలో తీసుకున్నారు. అక్టోబరు 3న చైనా విశ్వసమితుకపు బుద్ధిగా దాడిచేసిన తరువాతనే వీరిని నిర్బంధంలో తీసుకోవడం జరిగింది. ఉపద్రవంఎదురైనప్పుడుఇలాటివర్గ తీసుకోవడం ప్రభుత్వ ఉనికుకుటుంది!

యుద్ధశైదీల గురించి తెనివాలో 1949 లో పదుప్పుకున్న అంతర్జాతీయ నిబంధనావళిని పాటించే భారత ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది. చైనా భారతదేశాలు రెండూ, ఈ నిబంధనావళిని ఆమోదించి సంతకాలు చేసినవే.

యుద్ధం చేస్తున్న దేశాలు, నిర్బంధితులను పరిగా రక్షించాలనీ ఉద్దేశముగా వారిని పోషించి, వారికి సకల వైద్య సదుపాయాలూ అందచెయ్యాలనీ, 81వ నిబంధన విధించింది. వారిని నిర్బంధంలో ఉంచిన ప్రదేశం మురికిగా ఉండరాదు, ఆరోగ్య జీవనానికి అనుకూలముగా ఉండాలి. నివసించడానికి ఆ శిబిరంలోనే ఇళ్ళు ఏర్పాటుచెయ్యాలి. అని 85వ నిబంధన ఆదేశించింది. వారి సొంత వస్తుసామగ్రిని కూడా తెచ్చుకొనివ్వాలని 97వ నిబంధన. స్వదేశం వెళ్లిపోవాలని కోరేవారిని-దేశభద్రతకు ముప్పు రాకుండా వుంటే వెళ్లిపోనివ్వాలి.

ఈ నిబంధనల ప్రకారమే, స్వదేశం వెళ్ళిపోదల్చుకున్న వారికి అనుమతిస్తామని దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మార్చి 8వ తేదీన ప్రకటించారు.

చైనా నిబంధనల ప్రకారం, అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘం ప్రతినిధి శిబిరానికి వెళ్ళి నిర్బంధితులను చూడ్డానికి భారతదేశం అనుకూలం కల్పించింది. శ్రీ ఆండ్రీ-డ్యురాండ్ అనే ప్రతినిధి వెళ్ళిచూసి, అక్కడి పరిస్థితు లన్నీ సంతృప్తికరంగా వున్నట్లు తెలియజేశారు-ఈ శిబిరం పదుపాయంగా చక్కని స్థలంలో వుందనీ, నిర్బంధితులు సుఖంగా, విశాలమైన ఇళ్ళలో ఉన్నారనీ. ఆరోగ్యకరమైనదనీ. మంచినీటి వసతి అన్నీ ఉన్నాయనీ చెప్పారాయన. ఆ ప్రదేశం అంతా పరిశుభ్రంగా వుందన్నారు.

ప్రతి నిర్బంధితుడికీ రోజూ 15 బౌన్సుల బియ్యం, ఆరు బౌన్సుల కూరగాయలు, ఆరు బౌన్సుల మాంసం, పాలుగు బౌన్సులు గోధుమ, రెండు బౌన్సులు పప్పులు, అర్ధబౌన్సు వంటదార, అర్ధబౌన్సు టీ, ఒక బౌన్సు పాలు, ముప్పావు బౌన్సు వంటమాసె ఇస్తున్నారు. ఇవిగాక నెలకి అయిదు రూపాయలు ఇస్తారు పిల్లలకి ఉచితముగా రోజులు ఆర్థలిటరీ పాలు ఉచితముగా ఇస్తున్నారు. నిర్బంధితులు బాలాసుంది తమ కుటుంబాలను కూడా రప్పించుకున్నారు-

ఇంత అటు చైనా ప్రభుత్వం చేసి పని పోల్చి చూడండి. అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ఎన్నిసార్లు అర్థించినా, అక్కడ నిర్బంధంలో వుంచిన భారత సైనికుల చూడనివ్వలేదు. ఇది తెనివా నిబంధనాలకి పూర్తిగా విరుద్ధం.

చైనావారిని నిర్బంధంలో వుంచి, వారి ప్రాణమూనాలకుముప్పుతెస్తూ తెడిరించి చైనావల్ల కానలేని పదుపాయాలు పొందాలని భారత ప్రభుత్వము ప్రయత్నిస్తోందని, చైనా ప్రభుత్వం ఒక ఆరోపణ చేసింది. అ॥ చేసి చైనాలో నిర్బంధములో వుంచిన భారతీయ యుద్ధఖైదీలనూ, పారుతైన చైనా జాతీయులనూ పరిపూర్ణముగా చూడాలనుకుంటున్నారన్నమాట. ఇది కేవలం అసందర్భమోడ తప్ప మరేమీ కాదు. చైనా వారిని స్వదేశం వెళ్ళిపోవాలను కొంటే వెళ్లిపోవుటకై స్వేచ్ఛ ఇస్తారని భారత ప్రభుత్వం. కానీ వాస్తవంగా ఎంతమంది వెళ్లిపోవాలి కోరుకుంటారో చూడాలి. నిర్బంధములో లేని చైనా జాతీయులు స్వేచ్ఛగా దేశంలో తమ వృత్తులు సాగిస్తూ ధనార్జన చేసుకొంటున్నారు. భారత యుద్ధఖైదీలకి, చైనా జాతి నిర్బంధితులకి ముడిపెట్టనవసరం లేదనీ, చైనావారు కోరితే స్వదేశం వెళ్లిపోవచ్చునని, భారత ప్రభుత్వం స్పష్టంగా తెలియచేసింది.

—ఎస్. గోవిం.

గోవా శాసనసభ

మంత్రిమండలి

డిసెంబర్ 19న ప్రారంభోత్సవానికి అవకాశం

పాంజిమ్, ఏప్రిల్ 18

గోవాకు ఏర్పరచబడే శాసనసభ మరియు మంత్రిమండలి డిసెంబర్ 19వ తేదీన ప్రారంభోత్సవము జరుగగలదు. 1964 జనవరి 23వ తేదీన గోవా విముక్తి ద్వితీయ వార్షికోత్సవము జరుగుతుంది. ఈసమాచారాన్ని గోవా డామన్ దయ్యూ కాంగ్రెస్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు పురుషోత్తమ్ కాంకోడర్ తెలిపారు.

గోవా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రతినిధివర్గం ఈమధ్య ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి లాల్ బహాదుర్ శాస్త్రిని కలసింది. అప్పుడు గోవా శాసన సభ సభ్యుల సంఖ్యను ముప్పదికి పెరుగు పరుచబడి పెంచాలని కోరబడినది.

క్రీడలలో జాతి విద్వేషం

మాస్కో, ఏప్రిల్ 18

ఒక్కదక్షిణాఫ్రికా రిపబ్లిక్‌లోనే యూరోపియన్ తెర క్రీడా శాలలు శ్వేతజాతీయులతో కలసి పోటీలలో పాల్గొనరాదని అధికార యంత్రంగా నిషేధించింది- అయితే రాబోవు దక్షిణాఫ్రికన్ ఛాంపియన్ షిప్ పోటీలకు అన్నిజాతుల క్రీడాకారుల పేర్లూ నమోదు చేయబడ్డాయి-ఇంతేకాకవిద్వేషము తమ విధానాన్ని మార్చుకున్నారా! లేదు- శ్వేతజాతి క్రీడాకారులు తక్కిన వారికంటే 30 నిముషాలు ముందు ప్రారంభిస్తారు- మే 19న ఎథెన్స్‌లో జరగనున్న అంతర్జాతీయ పోటీలకు ఇట్టుమన్న ఎంపికచేయడం కోసమై యీ పోటీలు జరుగుతాయి కనుక బలమైన ఇట్టు కోపం అందరిని పొల్గొన నిస్తున్నారు. వారి మధ్య అందులో యీ జాతి వివక్షత.

మున్సిపల్ కార్యాలయ భవన శంకుస్థాపన

సంగారెడ్డిలో రాష్ట్ర ఆర్థిక మంత్రిచే

సంగారెడ్డి, ఏప్రిల్ 18

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సతీసమేతంగా ఈనెల 13వ యి క్కడకు వచ్చి సంగారెడ్డి తాలూకాలోని పరిసర గ్రామాలకు చెందిన రైతులకు రూ- 9 లక్షలు విలువచేయు రక్షణపాండ్లను బహూకరించారు- స్థానిక పురపాలక సంఘ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేశారాయన. ఈ సందర్భములో జరిగిన సభలో పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీ ఆగమయ్య ఆర్థిక మంత్రికి స్వాగతం చెప్పారు- శ్రీ పి- రామకుంటారెడ్డి ఎం- ఎల్- ఏ, మెదక్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జగన్నాథరెడ్డి, మెదక్ కలెక్టర్ శ్రీ శాస్త్రి, రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి- పాటిల్, ప్రభృతులు సభలో ప్రసంగించారు. ఇదేరోజున జరిగిన సంగారెడ్డి పట్టణ సమితి తృతీయ వార్షికోత్సవానికి రాష్ట్ర ఆర్థికమంత్రి సతీమణి శ్రీమతి కాసు రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు. మండలి అధ్యక్షురాలు శ్రీమతి పి. కాంతారెడ్డి సంస్థ వార్షిక నివేదిక చదివారు పట్టణ మండలి వార్షికోత్సవ సందర్భంలో నిర్వహించబడిన ఆటల పోటీలలో గెలుపొందిన పిల్లలకు శ్రీమతి కాసు రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి బహుమతిప్రదానం చేశారు. మండలి కార్యదర్శిని శ్రీమతి యూ పద్మతి వందన సమర్పణ చేశారు- (స్వ-వి-)

పెద్ద స్టీమ్‌టర్బయిన్ల డిజైన్లు

లెనిన్‌గ్రాడ్, ఏప్రిల్ 18

సోవియట్ దేశంలో 1,500,000 కిలోవాట్ల స్టీమ్ టర్బయిన్ మరియు డిజైన్ చెయ్యడం గురించి పరిశోధనా కృషి ప్రారంభమైంది. 500,000 కిలోవాట్ల టర్బయిన్ల నిర్మాణానికి పన్నాహాలు జరుగుతున్నాయి. 1,000,000 కిలోవాట్ల టర్బయిన్లు డిజైను చేయబడుతున్నాయి-రాబోవు 20 ఏళ్ళలో నిర్మించబడనున్న 640 విద్యుత్ కేంద్రాలలో అత్యంత పెద్ద వాటికోసం యీ టర్బయిన్లు తయారవుతున్నాయి.

కాంగోలో ఐక్యరాజ్య సమితి ఖర్చు

బిలియన్ 2 కోట్ల డాలర్లు ఇచ్చినట్లు కామన్స్ సభలో వివరణ

లండన్, ఏప్రిల్ 18

కాంగోలో ఐక్యరాజ్య సమితి ఖర్చులకు 2,00,00,000 డాలర్లు యిచ్చినట్లు బ్రిటన్. 1,20,00,000 డాలర్ల సమితి కాండ్లను కొన్నది బ్రిటన్. కామన్సుసభలో ఒకప్రశ్నకు సమాధానముగా లార్డ్ ప్రివీపేస్ శ్రీ ఎడ్వర్డ్ హీత్ ఈవివరాలు తెల్పారు.

రాంగోలో ఐక్యరాజ్య సమితి ఖర్చు

బ్రిటన్ 2 కోట్ల డాలర్లు ఇచ్చినట్లు కామన్స్ సభలో వివరణ

లండన్, ఏప్రిల్ 18

కాంగోలో ఐక్యరాజ్య సమితి ఖర్చులకు 2,00,00,000 డాలర్లు యిచ్చినట్లు బ్రిటన్. 1,20,00,000 డాలర్ల సమితి కాండ్లను కొన్నది బ్రిటన్. కామన్సుసభలో ఒకప్రశ్నకు సమాధానముగా లార్డ్ ప్రివీపేస్ శ్రీ ఎడ్వర్డ్ హీత్ ఈవివరాలు తెల్పారు.

ఇన్‌ఫెన్‌టోస్ డీలర్స్ స్కీమ్

(29-10-1932 నుండి 31-3-1933 వరకు)

కూపన్స్ తీసుకొనుటకు ఆఖరు తేదీలు

గ్రీన్ కూపన్స్ — 15-4-1968

రెడ్ కూపన్స్ — 30-4-1968

ఇంతకుముందు తెలిపిన ప్రకారం గ్రీన్ రెడ్ కూపన్లు కలిగి యున్న డీలర్లు తమ కూపన్లను గడువు తేదీ ముగియులోపు కరిపెనీ కార్యాలయములో అందచేయగలరు. గడువు జాబితా తరువాత వచ్చే కూపన్లు చెల్లనేరవు.

హైదరాబాద్ [illegible]

ఫార్మస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్

ఇండస్ట్రియల్ ఏరియా, అమీర్‌పేట్, హైదరాబాద్-30. (ఆం. ప్ర.)

(A. A)

జాన్ కల్వర్ట్

ఇంద్రజాల ప్రదర్శన ప్రకటనను

చివర పేజీలో

చూడండి

ఆకర్షణీయమైన సరికొత్త స్టాకు

పెద్ద ఎత్తున యిప్పుడే వచ్చినది

బనారస్

* దేవేక * లెంగుబూరు * గుంటూరు * గద్వాల

చీరెలు

ఆధునిక సరికొత్త రకము

రా - కాటన్

సిల్కు చీరెలు

సరసమైన ధరలలో మీకు నచ్చిన రకము ఎన్నుకొనుడు

గత 49 సంవత్సరముల నుండి హైద్రాబాద్‌లోనున్న మా ప్రదర్శనశాల

ఆర్. ఆర్. గోపాల్

క్లాత్ మర్చంట్స్

పత్తర్‌ఘట్టి, హైద్రాబాద్-2.

ఫోన్: 41854. స్థాపితము: 1914.

వేలం వేలం వేలం

గోషామహల్ కుంటలో 400 చ. గ. వైశాల్యపు స్థలములో అధునాతన సౌకర్యములతో నిర్మించబడిన నూతన గృహము 21-4-68 ఉ॥ 11-0 గం. వేలం వేయబడును.

కొనదలచినవారు ఇంటిని మరియు సంబంధించిన డాక్యుమెంట్లను 20-4-68 వరకు తనిఖీ చేసుకోవచ్చును.

షా అండ్ కంపెనీ

(పబ్లిక్ ప్రాపర్టీ ఆక్షనీర్స్)

లిబర్టీరోడ్, హిమాయత్‌నగర్

మహిళాసభ

సన్నాహక సంఘమేర్పాటు

మాస్కో, ఏప్రిల్ 18

జూన్ 24 నుండి 29 వరకూ మాస్కోలో జరుగనున్న ప్రపంచ మహిళాసభ సన్నాహాలకు తోడ్పడేందుకు సోవియట్ దేశంలో 60 మంది సభ్యులతోకూడిన ఒక సంఘం ఏర్పాటయింది. దీనికి వినా పోపోవా అధ్యక్షురాలు- ఇందులో నీనా కృష్ణేవా, ఎకతెరినా ప్రుత్సేవా, రచయిత్రి కాందా వానిలెవ్‌స్కయా, రైతాంగన నడెజ్డా తర్గానా, నర్తకి ఓల్గా లెపెషెవ్‌స్కయా తదితరులు సభ్యులుగా వున్నారు.

ఆటోమాటిక్ పైలట్

మాస్కో, ఏప్రిల్ 18

విమానం జారకుండటానికి నేలకు దిగడానికి ఒక కొత్తయంత్ర సాధనము పరీక్షించబడింది. 400 మీటర్ల ఎత్తున వున్నప్పుడు యీ సాధనాన్ని పని చేయించడం మొదలుపెడితే విమానం జారకుండటంతోనే విమానాశ్రయములో భద్రముగా దిగుతుంది. చివరకు 3 మీటర్ల ఎత్తునుండే విమానం తోడ్పడు విమానాన్ని అదుపులో పెడతాడు. ఈ సాధనంవల్ల విమానాలు ఎలాంటి వాతావరణ పరిస్థితులలోనైనా నేలపై దిగగలవు.

వీరందరిని ఉద్దేశించు మాట్లాడుచు కేంద్ర ప్రభుత్వ సమాచార, ప్రసారశాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు చెప్పిన మాటలు జాగ్రత్తగా గమనించదగినవి: "ఉత్తమ చిత్రాల నిర్మాణంలో మన మందరం ఆసక్తిని కలిగి యున్నాము. ఉత్తమ చిత్రాల నిర్మాణంకొరకు యిదివరకు తగినంత కృషి జరిగినప్పటికిని యింకను అభివృద్ధి జరుగడానికి అవకాశమున్నది. శ్రేష్ఠమైన, నాణ్యమైన చిత్రాలను నిర్మించడానికి వీలయినంతవరకు పాటుబడాలని, ప్రయత్నించాలని గోపాలరెడ్డిగారు బొంబాయి సినిమా పరిశ్రమ వారి సమావేశంలో హితబోధ చేసినారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి ఫిలిం ఫెడరేషన్‌వారు సెన్సార్లను నిర్వహించవలెననిగూడ కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రిగారు సూచించినారు. బొంబాయి సినిమా పరిశ్రమ వారి సమావేశంలో గోపాలరెడ్డిగారు చెప్పిన యీ మాటలను, సూచనలను కలకత్తా, మద్రాసు తదితర సినిమా రంగాలవారును శ్రద్ధతో పరిశీలించి, అనుసరించవలసియున్నది. ఫిలిం పరిశ్రమకు సంబంధించిన వారికి గోపాలరెడ్డిగారు సకాలములో సమంజసమైన హితవును చెప్పినారని మాఅభిప్రాయము.

ఇటీవల ప్రకటితమైన ప్రభుత్వ ఫిలిం అవార్డుల ఫలితాలను పరిశీలించినపుడు ఉత్తమ చిత్రాల నిర్మాణముకొరకు కేంద్ర సమాచార, ప్రసారశాఖా మాత్యులు బొంబాయిలో చేసిన ఉద్బోధయెంతో విలువైనదని, ఫిలిం పరిశ్రమ వారికి అవశ్యము అనుసరణీయమైనదని మనకు తెలిసి రాగలదు. ఈసారి రాష్ట్రపతి బహూకరించే అవార్డుల ఉత్సవాన్ని బహిష్కరించదలచుకొన్నారట. ఇది యెంతవరకు జరిపిన తెలి[illegible] త్సవాల హడావుడిలో, ఆర్భాటములో. పరస్పర శ్లాఘన పటాటోపములో మనకున్న అత్యుత్సాహాన్ని సరియైన దారులకు మళ్ళించి చో నిశ్చయముగా ఉత్తమ తెలుగు చిత్రాలు నిర్మించబడగలవు. మరొకమారు బొంబాయి సమావేశంలో గోపాలరెడ్డిగారు చెప్పిన మాటలను మేము మన ఫిలిం పరిశ్రమ వారికి జ్ఞాపకం చేస్తున్నాము.

హోంగార్డుల ప్రారంభోత్సవం

వరంగల్ కలెక్టరుచే

వరంగల్, ఏప్రిల్ 18

